# ముడుపు

గీతా సుబ్బారావ్

నువ్వు హైదరాబాద్ వెళ్తున్నావా లేదా?

గట్టిగా గద్దించి మరి అడిగాడు సుశీలని భర్త గోపాలం

వాళ్ళు చెల్లెలు పెళ్ళి చేసే హడావుడిలో వున్నారు' నేను వెళ్ళి మా ఆయనకి ఓ అయిదువేలు కావాలి అని ఎ మొహం పెట్టుకు అడగమంటారు?

గోపాలం భోజనం చేస్తున్న పళ్ళెం విసిరికొట్టాడు కాస్త లో తప్పింది కానీ లేకుంటె సుశీల ముఖం బద్దలైపోయేదే'

సుశీల కళ్ళలో నీళ్ళు తిరిగాయి'

పెళ్ళి అయి అయిదేళ్ళు అయింది' ఇద్దరు పిల్లలున్నారు' ఇంకా అత్తగారింటికి వెళ్ళడం మామగారిని డబ్బు అడగడం చిచి

అవును మి వాళ్ళు లక్షలు లక్షలు గుమ్మరించారుకదా'

మావాళ్ళు లక్షలు లక్షలు గుమ్మరించే శక్తి వున్న వాళ్ళయితే ఇవాళ మి చేత ఇన్ని మాటలు ఎందుకు తినాలి?

పెళ్లినాటి నుంచి ఇవాళ్టి వరకూ మి వాళ్ళు ఎనాడయినా అడిగింది యిచ్చారా?

పెళ్ళికి ముందే అడిగి వుండవలసింది' ఆరోజున ఉద్యోగం చేస్తున్న అమ్మాయి అయితే చాలు అని మిరేగా అన్నారు' పెద్దకూతురుకి బ్యాంకు ఉద్యోగం అయింది కష్టాలన్నీ తీరిపోయాయి అని నాన్న ఎంతో సంతోషించాడు' మొదటి జీతం చెతికి రాకుండానే మిరు నన్ను పెళ్ళి చేసుకున్నారు

సుశీలా' హద్దూ పద్దూ లేకుండా మాట్లాడుతున్నావ్' నువ్వు దిగివచ్చిన అప్సరసవని నీ వెంట పడి నేను చేసుకున్నానా?

నేను అప్సర్సనో దేవకన్యనో పెళ్ళికి ముందు మిరు రాసిన వుత్తరాలు యిస్తాను' ఎం రాశారో మిరే చదువుకోండి''

ఎమిటి నన్ను బ్లాకు మెయిల్ చేస్తున్నావా?

భర్తని బ్లాకు మెయిల్ చేసే స్థితికి ఇంకా దిగజారలేదు మరి? నేను ఓ అయిదు వేలు అడిగినందుకేగా ఇన్ని కథలు వల్లించి ఇన్ని మాటలు చెప్తున్నావ్?

నేనేం కథలు చెప్పడం లేదు' మిరు అడిగినప్పుడల్లా అయిదు వేలు కాదు అయిదు వందలు కూడా యిచ్చే స్థితిలో మానాన్న లేరు'

పోనీ నువ్వు ఇవ్వు'

నేను ఇవ్వాలా? నేను ఇవ్వగలనో లేనో మికు తెలీదా? స్కూటర్ కొనుక్కుంటానంటే నేకదా బ్యాంకులో లోను తీసుకొని యిచ్చాను'మి చెల్లెలు పెళ్ళికి కావాలంటే ఉన్న బంగారం అమ్మి యిచ్చానా లేదా?

నీ వుద్దేశం మి డబ్బంతా తీసుకొని నేను తాగి తందనాలు ఆడుతున్నానా? పేకాటలో పెట్టి తగలెడుతున్నానా?

అలా అని నేను అనలేదె

మరి ని మాట్లాడే తీరు అలాగే వుంది' నాకు ప్రమోషన్ వచ్చే అవకాశం రెండుసార్లు వచ్చి పోయింది' యిది ఆఖరి సారి రావడం' ఓ అయిదు వేలు వుంటే వాడి ముఖాన కొట్టి ఆ ప్రమోషన్ తెచ్చుకుందామని ఆశ' ప్రమోషన్ పస్తే రేపు




సుఖపడేది నేను కాదు' నువ్వు నీ పిల్లలు

సుశీల మాట్లాడలేదు– లేచి కిందపడ్డ అన్నం కంచం తీసి గది అంతా తుడిచింది గ్లాసులో మజ్జిగ పోసి–

నా మిద కోపం అయితే అన్నం మానడం దేనికి? మజ్జిగయినా తాగండి' అంది

గోపాలం మాట్లాడకుండా మజ్జిగ తాగేసి మంచం మిద వెల్లకిలాపడుకొని ఆలోచించడం ప్రారంభించాడు'–

ఎర్రబడ్డ కళ్ళూ మొహం కడుక్కొని సుశీల వచ్చి వక్కపొడియిచ్చి వెళ్ళిపోతూంటే – కొంగు పుచ్చుకు ఆపేడు–

భర్తకి ప్రమోషన్ వస్తుందంటే ఏ ఆడదయినా ఆనందిస్తుంది' మికు ప్రమోషన్ రావడం నాకు యిష్టం లేనట్టుగా నన్ను పరాయి దాన్ని చేసి మాట్లాడతారేం ? –అంటూ వెక్కి వెక్కి ఏడుస్తూ విదిలించుకు వెళ్ళిపోయింది సుశీల–

గోపాలం లేచి వచ్చి సుశీలని ఓదార్చేడు– దగ్గరగా తీసుకొని వెళ్ళి మంచం మిద పడుకో బెట్టాడు– పక్కనే కూర్చున్నాడు– జుట్టు నిమిరాడు– కన్నీళ్ళు తుడిచాడు–

నన్ను అర్థం చేసుకోరా మొద్దూ' నన్ను మరి విలన్‌లా చూడకు' అన్నాడు సుశీల నవ్వలేక నవ్వింది''

సుశీల రెండు చేతులతో భర్త ముఖాన్ని దగ్గరగా తీసుకుంది

–నన్ను ఇప్పుడు ఏం చేయమంటారో చెప్పండి'

నువ్వు రేపు ఉదయం గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో

బయలు దేరి హైదరాబాద్ వెళ్ళు! మీ నాన్నతో ఏం చెప్పకు! మీ అమ్మకి సంగతి అంతా చెప్పు! అప్పుగా అయినా సరే ఓ అయిదు వేలు ఇవ్వమని అడుగు! ఆ అయిదు వేలు నాకు కూడా ఇవ్వవద్దు– నేను మా ఆఫీసర్ అడ్రస్సు అవి యిస్తాను! మీ నాన్న గార్ని వెళ్ళి అతనితో మాట్లాడి ఆ ముడుపు చెల్లించమను! అంతే

నా ప్రమోషన్ రెక్కలు కట్టుకొని వస్తుంది! మీ చెల్లెలు పెళ్ళి కుదిరేలోగా అయిదు వేలూ అప్పు చేసి అయినా సరే తిరిగి యిచ్చేద్దాం!

నా జీతం పెరుగుతుంది కాబట్టి ఆ అప్పుకూడా వాయిదాలపద్ధతిలో తీర్చేద్దాం! సరేనా?

భర్త చెప్తున్న మాటల్తో సుశీల మెత్త బడిపోయింది–

అలాగే!

థాంక్స్! రెండు రోజుల వరకూ నువ్వు రావుకదా! రెండు రోజులు సరిపడా

అమ్మో ప్రొద్దుటే లేచి ఊరు వెళ్ళాలి కదా

ట్రేయిన్ ఎక్కి నిద్ర పోవచ్చు లేవోయ్!

అయ్యో పిల్లలు లేస్తారు! చప్పుడు చెయ్యకండి

* * * * *

పంపిన వాడికి బుద్ధి లేకపోతే నీకూతురుకి వుండవద్దూ?

నాన్న అమ్మ మీద అరుస్తున్నాడు

ఏమయినా అల్లుడు వెళ్ళూ అంటే వెళ్ళనూ అని అడెలా చెబుతుంది!

అవును! అది నిన్నగాక మొన్ననేగా కాపురానికి వెళ్ళింది! పైగా వాళ్ళ నాన్న స్మగ్లింగ్ చేసి లక్షలు లక్షలు ఆర్జిస్తున్నాడు కదా

అవేం మాటలండి? మీరు బడి పంతులు అయినంత మాత్రాన అడుక్కు తింటున్నారని అనుకొ మంటారా?

లేకపోతే బంగారం రాసులు పోసుకొని కూర్చున్నామా?

మీరు ఇలా తిక్క తిక్కగా మాట్లాడితే నేను ఆ బావిలో దూకి చస్తాను!

వద్దే అంతపని చెయ్యకు! ఇది వరకు రెండు సార్లు చేశావుగా! ఈ సారి చేస్తే సరాసరి జైల్లోకి పోవాలి!

మరి అల్లుడి సంగతి ఏం చేస్తారో చెప్పండి!

ఆ రెండో దాని పెళ్ళికోసం దాచిన మూడు వేలూ వాళ్ళ ముఖాన కొట్టు! ఏదో పెద్ద కూతురుకి బ్యాంకు ఉద్యోగం వచ్చింది అల్లుడు ఆఫీసరూ మిగిలిన ఇద్దరు అమ్మాయిల పెళ్ళిళ్ళూ వాళ్ళే చేస్తారని కలలు కన్నాను! అవి కలలే కదా! నా అవస్థ నేను పడతాను! లేదా ఏదో ఒక రోజు గుండెపగిలి చస్తాను! అప్పుడు ఆ ఇన్సురెన్స్ డబ్బులు వస్తాయిగా!

# ఉన్మాదం!

అందని
ఆకాశానికి
సముద్రానికి
కొలతలు
లెక్కలున్నాయిగాని
వివేకం నశించిన
ఆవేశానికి
పగకి
ఈ విశ్వంలో
కొలమానం లేదు

—మాధవరపు కృష్ణ

# ముడుపు

అవి పెట్టి ఆ యిద్దరికి రెండు మగ గాడిదల్ని చూసి ముడి పెట్టు!

ఆ యిద్దరూ కలిసి నిన్ను మెడబట్టి గెంటుతారు! నువ్వెళ్ళి మన స్కూలు దగ్గర అమ్మా అయ్యా అని అడుక్కొని తిను!ఏమైనా బడి పంతులు పెళ్ళానివి కదా నలుగురూ నాలుగు పైసలు వేస్తారు ఇంతకంటే హాయిగా బతకవచ్చు

పదమ్మా మీ నాన్నకి బీ ఏ బాగా ఎక్కువైంది కానీ నేను మాట్లాడతాగా! నువ్వు దిగులు పడకు

అని సుశీలని గదిలోకి తీసుకు వెళ్ళింది వాళ్ళ అమ్మ–

అక్క లోపలికి రాగానే చెల్లెళ్ళు యిద్దరూ సీరియస్‌గా చూశారు సుశీలని–

అమ్మా మేమిద్దరం చదువు మానేసి , నర్స్ ట్రెయినింగ్‌లో చేరిపోతాం! ఒక్క అల్లుడితో నే నాన్న సతమత మవుతున్నారు! మిగతా యిద్దరూ వస్తే ఇంకేం అవుతారో? మాకు పెళ్ళి కాకపోతే కొంపలేం మునిగి పోవు! అక్కకి పెళ్ళి అయింది కదా! అదే పదివేలు!

అంటూ బయటకు వెళ్ళి పోయింది పెద్ద చెల్లెలు–

సుశీలకి చాలా కష్టం వేసింది! చెల్లెల్ని పలకరించాలని ఎంతో ఆత్రంగా వస్తే కొరడాతో కొట్టినట్టు పెద్ద చెల్లెలు మాట్లాడేసరికి ఆ క్షణంలో పెట్టె తీసుకొని బయటకు వెళ్ళిపోవాలని అనుకుంది–

కానీ– తాను అలా చేస్తే పండుటాకుల్లా వున్న తల్లీ తండ్రి ఏమవుతారో అని ఆగిపోయింది డబ్బులిచ్చి సహాయం చేయలేక పోయినా కనీసం ఓదార్చ కుండా వెళ్ళి పోవడం మంచిది కాదనుకుంది–

మరి – కొన్నేపు ఆలోచించాక కొంచం పం మాత్రం పౌరుషం వస్తే మాత్రం తాను పర దగ్గరికి ఎలా వెళ్ళి పోగలదు'

వెళ్ళి ఏం చెప్పగలదు'

భర్త అనే ఆ మాటలకంటె ఈ మాటలే బాగున్నాయి అని తనలో తాను సర్దుకుంది–

–చిన్న పిల్ల దా మాటలు పట్టించుకోకు! అంది తల్లి

కన్నీళ్ళు కూడా బైటకు రాకుండా బావురు మంటూ గుండెల్లోనే ఏడ్చింది సుశీల

* * * *

ఈ వెండి గ్లాసు పళ్ళెం తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చుకో! మీ ఆయనకి ప్రమోషన్ వచ్చాకా విడిపించి ఇవ్వు! రెండో దాని పెళ్ళికి పనికి వస్తాయి!

అంది అమ్మ–

వద్దు అమ్మా! ఈ వూళ్ళో నాస్నేహితురాలు వుంది! దాని దగ్గరకు వెళ్ళి అడుగుతాను

–నిజమేనా! పిచ్చి పిచ్చి ఊహలకు పోయి ఏ అఘాయిత్యమూ చెయ్యకు!

ఎడవకమ్మా! నేను అలా చెయ్యడానికి చిన్న పిల్లని కాదు! ఒంటరి దాన్ని కాదు! నాకోసం కాకపోయినా ఆ పిల్లలకోస మయినా బతకాలి కదమ్మా!

–ఎమిటో! నీకు బ్యాంకు ఉద్యోగం వస్తే కష్టాలన్నీ గట్టెక్కి పోయాయని సరదా పడ్డాం

పెళ్ళి అయ్యాకే అల్లుడు వచ్చాడు కొడుకు లేని కొరత తీరి పోతుందని అనుకున్నాం

ఈ ప్రమోషన్ వస్తే ఆయనకి డబ్బుతో పని వుండదమ్మా! నేను ఏదోరకంగా సహాయం చేస్తాను!

పిచ్చి పిల్లా! నువ్వు సహాయం చెయ్యలేదని నేను బాధ పడటం లేదమ్మా! అల్లుడు ప్రమోషన్ కోసం అడిగితే చేతిలో డబ్బులు లేకపోయాయే అని బాధపడుతున్నాను

నువ్వేం బాధ పడకమ్మా! నా స్నేహితురాలిదగ్గరకు వెళ్ళి ప్రయత్నిస్తాను! నేనే పిచ్చి పనీ చెయ్యను! సరేనా!

ఆ దేవుడికి దండం పెట్టి వెళ్ళమ్మా! వెళ్ళిన పని విజయం కావాలని కోరుకో

* * * *

ఈ హైదరాబాద్‌లో సుశీలకి స్నేహితురాళ్ళు వున్నారు! కానీ అంత డబ్బుయిచ్చే స్నేహితురాళ్ళు ఎవరున్నారు?

అమ్మకి ఊరికే అలా చెప్పింది– మెల్లగా బస్‌స్టాండ్ దగ్గరకి వచ్చింది

బ్యాగ్‌లో భర్త యిచ్చిన ఆఫీసర్ గారి అడ్రస్ తీసుకుంది– ఏ బస్సు వెళ్ళు ఓ కనుక్కొని బస్సు ఎక్కింది–

ఆ ఆఫీసుకు చేరుకుంది–

ఆఫీసులో యిద్దరు ముగ్గురు అమ్మాయిలు వున్నారు– రిసెప్షన్‌లో మాత్రం అబ్బాయే

పున్నాడు-

ఎం పని మిద వచ్చారో రాయండి అన్నాడు

-మాట్లాడాలి

ఎం మాట్లాడాలో రాస ఇవ్వండ

రాస ఇవ్వడానికయితే రావడం ఎందుకో' ఉత్తరం రాసేదాన్ని కదా

మితో వాదించే ఓపిక తీరిక లేవునాకు' రాసిస్తే లోపలికి పంఎస్తాను' లేదా ఆయన బయటకు వచ్చేచరకూ వెయిట్ చెయ్యడం

సుశీల క్షణం ఆలోచించి-

నేను టి వి స్టేషన్ నుంచి వచ్చాను ఆయన్ని ఇంటర్వ్యూ చెయ్యాలి

అలాగా' ముందే చెప్పక పోయారా' అంటూ రిసెప్షనిస్టు గబాలున లేచి నిలబడి సుశీలకి కుర్చీ చూసించాడు -

మిరేం రాయనక్కర్లేదు' నేనే లోపలికి వెళ్ళి చెప్పి వస్తాను అంటూ గబగబాలోపలికి వెళ్ళి క్షణంలో వచ్చేశాడు

-లోపల ఎవరో మాట్లాడుతున్నారు' వాళ్ళు వెళ్ళగానే మీరు వెళ్ళురుగాని' కొంచెం కాపి తీసుకుంటారా?

-నో దాంక్స్''

-మీరు హైదరాబాద్ కి కొత్తగా వచ్చేరా?

-అవును'

అబ్బ హైదరాబాద్ టి వి లో ముఖాలు చూడలేక పోతున్నాం' మిరు ఢిల్లీ నుంచి వచ్చారా?

అవును'

మి అందమయిన ముఖం చూడగానే చెప్ప గలిగాను' మి లాంటి వారు ఇద్దరుంటే చాలండి'కనీసం మి ముఖాలు చూట్టానికయినా టి వి చూడవచ్చు

ఎమిటో తెగ పొగిడేస్తున్నారు'

అబ్బే నేను పొగట్టం లేదు' వున్న మాట అంటున్నాను' నేను హైద్రాబాద్‌లో రెండేళ్ళుగా వుంటున్నా ఒక్క హింది మాట రాదండి' కానీ 'టి వి లో ఢిల్లీ ప్రోగ్రాంలు అన్ని చూస్తాను'' ఎందుకో తెలుసా ఆ అందమయిన ముఖాలకోసం' సుశీల నవ్వింది

ఎంత స్వీట్‌గా నవ్వేరండి' ఈ హైదరాబాద్ టివి వాళ్ళు కనీసం మి లాంటి వాళ్ళను చూసి కూడా నేర్చుకోరండి' అసలు నవ్వరండి' దేశంలో బాధలన్ని వాళ్ళ ముఖానే వుంటాయి

బగవంతుడా ఈ సుత్తినుంచి నన్ను కాపాడు స్వామి అని తనలో తానే అనుకుంది సుశీల

పాపం దేవుడు వెంటనే కరుణించాడు సుశీలకి వెంటనే కబురు వచ్చింది

సుశీల బిక్కు బిక్కుమంటూ లోపలికి అడుగు పెట్టింది

సుశీలని చూడగానే ఆపిసర్ ముఖం ట్యూబ్‌లైట్‌లా వెలిగింది

- కమిన్ ప్లీజ్' కూర్చోండి' కాపి తీసుకుంటారా' కూల్ డ్రింక్ తీసుకుంటారా'

-ఎమి వద్దండి'

అలా అనకూడదు' మంచి నిమ్మరసం తెప్పిస్తాను ఆఫిసర్‌గారు నిజంగానే టి వి స్టేషన్ నుంచి వచ్చాను అనుకుంటున్నట్టు వున్నాడు' ఒక అబద్దానికి వెయ్యి అబద్ధాలు ఆడాలి కాబోలు అనుకుంది సుశీల

విషయం అబద్ధంతో నే ప్రారంబించింది-

నేను కలకత్తా టి వి లో పని చేస్తున్నాను' మావారికి విజయవాడలో ఉద్యోగం' అందుకే మానేసి విజయవాడ వెళ్ళిపోయాను

కొత్తగాపెళ్ళి అయినట్టు వుంది'

కొత్తగా కాదూ

మిరు చెప్పక్కర్లేదు' నేను సైకాలజిలో నెంబర్‌వన్‌ని' అన్నాడు ఆఫసర్

తెల్లషర్టు నల్లనిటై ముఖానికి రూపాయిబిళ్ళంత కుంకుమబొట్టు ఓ యాభై యాభైరెండేళ్ళు వుంటాయి మనిషి నల్లగావున్నా కళగానే వున్నాడు' బహుశా మద్రాసువాడై వుండాలి

నేను మితో మాట్లాడానికి వచ్చాను' మిరు

దారాళంగా మాట్లాడండి' నేను కళాప్రియుణ్ణి'

మితో నాకు ఒక పనికావాలి

ఒక్కటేంటి' పదిపనులుచేసిపెడతాను' నేను


# జీవితం చాలా అపురూపమైనది జీవించండి దర్జాగా



బ్రిల్‌క్రీమ్, మీ వ్యక్తిత్వానికి కొత్త అందం తెచ్చేందుకు ప్రత్యేకంగా తయారు చేయబడింది. జిడ్డుగా ఉండని ఈ క్రీమ్, మీ జుట్టుకి కొత్త రూపు సమకూర్చి రోజంతా పొందికగా ఉండేలా చేస్తుంది




క్రీమ్ హెయిర్ డ్రెసింగ్ మీ జీవనశైలికి వన్నె తెస్తుంది

చెప్పానుకదా కళాకారులంటే నాకిష్టం అని

థాంక్స్! మావారికి మీరు ప్రమోషన్ ఇప్పించాలి

గుక్కతిప్పుకో నివ్వకుండా భర్త పనిచేసే వివరాలు కావలసిన విషయాలూ అన్నీ చెప్పేసింది సుశీల-

ఆఫీసర్ అలా సుశీలని చూస్తూ నిర్ఘాంతపోయాడు-

మీరు కాదనరనీ చాలా మంచివారని స్వయంగావచ్చి చెప్తే చేస్తారని విని మీ దగ్గరకు రిక్తహస్తాలతో వచ్చాను అంటూ సుశీల అబద్ధంమీద అబద్ధం ఆడేసింది! అడది తల్చుకుంటే ఎన్ని అబద్ధాలయినా చెప్పగలదు అనే విధంగా అబద్ధాలు చెప్పింది

నీ పేరేంటన్నావ్

సుశీల

చూడు సుశీలా! నువ్వే స్వయంగావచ్చావు కాబట్టి నేను స్వయంగా కాదనలేకపోతున్నాను! మీ ఆయన కాగితాలూ పయిలూ అన్నీ తెప్పించి చూస్తాను! నువ్వు సాయంత్రం మా యింటి కోసారి రా? అక్కడ మాట్లాడదాం ఇక్కడ ఇలాంటి విషయాలు మాట్లాడితే చాలా ప్రమాదం! ఇంటలిజెన్స్‌వాళ్ళు తెగ తిరుగుతున్నారు సరేనా?

సరేనండి!

ఇదిగో ఇది నా యింటి అడ్రస్సు- ఆరు తర్వాతరా! సరేనా?

సరేనండి! వెళ్ళొస్తానండి!

కాఫీతాగి వెళ్ళు

* * *

మీ మాటలు నాకేం అర్థం గావటంలేదండి!

ఇందులో అర్థం కాకపోవడానికి నేనేం అరవంలో మాట్లాడటం లేదుకదా

లేదు

మరి! నేను మంచివాడనని స్వయంగావస్తే చేస్తానని చెప్పారుకదా

చెప్పారండి

అవి చెప్పినవారు ఇది ఎందుకు చెప్పలేదు! చెప్పే వుంటారు! చెప్పకుండానే నేను రిక్త 'హస్తాలతో వచ్చాను అని ఎలా చెప్పావ్'

నేను అలా అనుకోలేదండి

మరి ఎలా అనుకున్నావ్?

మరి మరి

చూడు సుశీలా! నేనేం నిన్ను బలాత్కరించను! మానభంగం చెయ్యను! నువ్వు భయంలేకుండా చెప్పు

-మావారికి ఈ చాన్సు పోతే మళ్ళీ ప్రమోషన్‌వచ్చే అవకాశం ఇప్పట్లో లేదండి!

లేదు! నన్నేం చెయ్యమంటావ్?

ప్రమోషన్ ఇచ్చి పుణ్యం కట్టుకోమంటాను

# ముడుపు

పుణ్యం నాకువద్దు!

మరి ఈ టేబిల్‌మీద భగవద్గీత అష్టోత్తరనామాలు ఈ పుస్తకాలన్నీ ఎందుకండీ?


చేసిన పాపం పోవడానికి!

అంటే

చూడు సుశీలా! నన్ను ఆట్టే విసిగించకు మీ ఆయనకి ప్రమోషన్ కావాలి! నేను చేస్తాను!! ఇవ్వడానికి నీ దగ్గర డబ్బులులేవు! ఏముంటే అది యివ్వు!

ఛీ మీలాంటివాళ్ళు మాట్లాడవలసిన మాటలేనా?

ఆవేశం వద్దు! నిదానంగా ఆలోచించు! నువ్వు నీ ప్రమోషన్ కోసం వచ్చావా? లేదు! మీ ఆయన ప్రమోషన్ కోసం




వచ్చావ్! అవునా

భర్త కోసం ఈ మాత్రం త్యాగం చెయ్యలేవా?

ఇది త్యాగమా?

త్యాగమే! ఆనాడు సుమతి భర్తని నెత్తిమీద కూర్చోపెట్టుకొని సానికొంపకి తీసుకు వెళ్ళింది! అది పాపమా? సావిత్రి భర్తకోసం యముడి వెంట వెళ్ళింది! అది పాపమా? అనసూయ చీరవిడిచి త్రిమూర్తులకు అన్నం పెట్టింది! అది పాపమా? ఇవాళ నీ భర్తకోసం నువ్వు చేస్తున్న ఈ త్యాగం పాపం ఎలా అవుతుంది?

ఛ! ఇదన్న మాట మీరు చదివిన పురాణాల నీతి!

నీతి- అవినీతి గురించి మాట్లాడుకోవలసిన సమయమా ఇది? నీకు అది కావాలి ఇది కావాలి అని ఏడుకొండలవాడికి ముడుపులు చెల్లించుకుంటున్నావాలేదా ఇది అంతే

-ఇది మహా పాపం ఆ ఏడుకొండలవాడితో పోల్చుకుంటే కళ్ళుపోతాయ్

-కళ్ళు పోయాయి కాబట్టే కళ్ళజోడు వాడుతున్నాను! సరే ఇది పాపమే! నీ భర్తకోసం చేస్తున్నావు! చెయ్యి! ఈ పురాణాల మీద నమ్మకం లేకపోతే ఏదయినా చర్చికివెళ్ళి, ఫాదర్ చెవిలో చేసిన పాపం చెప్పు! అదే పోతుంది!

తప్పదా?

తప్పదా అని నన్ను అడుగుతా వెందుకూ? అవసరం నీది! నిర్ణయంనీది తెల్లగావున్న నీ శరీరం చూసి మోజుపడ్డాను! ఇచ్చి పుచ్చుకో

నేను అలాంటిదాన్ని కాదండి!

తెలుసు! నేను సైకాలజీలో పస్టు అని ముందే చెప్పానుగా! నువ్వు అలాంటిదానివని తెలిస్తే ఇలా ఇంటికి ఎందుకు రమ్మంటాను? అలాంటివారు హైద్రాబాద్‌లో చాలామంది దొరుకుతారు

నన్ను వదిలిపెట్టండి!

నేను నిన్ను వదిలిపెట్టక పట్టుకున్నానా? నీకూ నాకూ మూడు గజాల దూరంవుంది! నువ్వు మీ ఆయనకి ప్రమోషన్ కావాలని వచ్చావు! నేను సరే అన్నాను! బలవంతం ఏమీలేదు! నిర్ణయం నీది!

నువ్వు ఈ ఇంట్లో నుంచి బయటకు వెళ్ళావు అనుకో! నువ్వు మహా పతివ్రతవని ఎవరూ అనుకోరు! నేను ఎలాంటి వాడినో ఎక్కువాళ్ళకేకాదు పైవాళ్ళకి కూడా తెలుసు! ఎవరి అవసరాలు వారివి!!

తప్పదంటారా?

సుశీలా! నీ శ్రేయోభిలాషిగా నీ మీద మోజుపడిన వాడిగా చెప్తున్నాను! ఇంతవరకూ వచ్చావు ఆ కాస్తలో పోయేది ఏమీ వుండదు! నీకు యిష్టం అయితే ఆ గదిలోకి వెళ్ళు! కష్టం అయితే వచ్చిన దారినే వెళ్ళిపో

సుశీల కాస్సేపు ఆలోచించింది కళ్ళలో నీళ్ళు బొటబొట రాల్తూ వుండగా అతని పడక గదిలో అడుగుపెట్టింది

* * * * * *

సుశీలా! సుశీలా!!

మీ నాన్నగారి దర్మమా అని నాకు ప్రమోషన్ వచ్చింది! ఇదిగో స్వీట్స్! అరే ఏమిటి ఇంత డల్లుగా వున్నావు? ఇంకా ప్రయాణం బడలిక తగ్గలేదా? రెండ్రోజులు సెలవుపెట్టి రెస్టు తీసుకో

సుశీలని దగ్గరగా తీసుకున్నాడు భర్త-

నీలాంటి భార్యవుంటే నాకేం లోటువుంటుంది? అన్నాడు గోపాలం

చెళ్ళుమని కొరడాతో కొట్టినట్టయింది సుశీలకి-

మీలాంటి భర్తలుంటే నాలాంటి పతివ్రతలే వుంటారు అని మనసులోనే అనుకుంది సుశీల! □